# విక్టరీ

-తుర్లపాటి పద్మ



"కౌసల్యా సుప్రజారామా"... ... ... అని వినిపించేసరికి, అప్పుడే టైమ్ 6 గం.లు అయిందా? అయినట్లే అనుకుంటూ టైము చూసింది హేమ. సరిగ్గా 6 గం.లు అయింది. లేచి కాలేజీకి వెళ్ళడానికి రెడీ అవుతోంది.

'హేమ తండ్రి పరంధామయ్య. తల్లి పార్వతమ్మ. పార్వతమ్మగారు ఉదయం 4 గం.లకే నిద్ర లేచి, బావి దగ్గర చన్నీళ్ళతో తలారా స్నానం చేసి, మడికట్టుకొని, భర్త పూజకి పూలు, పూజ సామానులు సిద్ధం చేస్తుంది. పరంధామయ్యగారు 7 గంటలకు పూజ పూర్తిచేసి కాఫీ తాగుతారు. పూజ పూర్తయ్యేవరకు ఆయన పచ్చి మంచి నీళ్ళు ముట్టుకోరు.

'హేమా! హారతి కళ్ళకద్దుకో!"

తండ్రి పరంధామయ్య పిలుపువిన్న హేమ వచ్చి దేవుడికి దణ్ణం పెట్టుకొని, హారతి తీసుకొని కాలేజీకి బయలుదేరింది.

మెరూన్ కలర్ పూలు ఉన్న లంగాకి, మెరూన్ కలర్ జాకెట్ వేసుకొని, దాని మీద తెలుపుమీద మెరూన్ పూలు ఉన్న వోణీ వేసుకుంది. మెడలో సన్నని గోల్డు చెయిన్. చెవులకి జూకాలు. పెద్ద జడ. చక్కగా అందంగా కుందనపు బొమ్మలా ఉంది హేమ. నడుస్తుంటే గజ్జెలు ఘల్లు, ఘల్లుమంటున్నాయి.

"అమ్మా! నేను వెళ్ళొస్తా!" అంటూ బుక్స్ తీసుకొని బయటకు వచ్చి, గులాబి చెట్టుదగ్గరకి వెళ్ళి ఒక గులాబి కోసి తలలో పెట్టుకొని, ఇంకో గులాబి చేతిలో పట్టుకొని బయలుదేరింది.

"ఆ పువ్వు ఎవరికే"! అంది పార్వతమ్మ.

"శాంతి"కి చెప్పింది హేమ.

"శాంతికి ఇవ్వకుండా, నువ్వు పూలు పెట్టుకోవు కదా" అని నవ్వి, పార్వతమ్మ లోపలికి వెళ్ళిపోయింది.

శాంతి హేమ ఫ్రెండ్స్. హేమవుండే వీధిలోనే ఉంటుంది. హేమ వెళ్ళేసరికి శాంతి బుక్స్ పట్టుకొని రెడీగా బయట నిలబడి ఉంది. ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ బయలుదేరారు. శాంతి అంటే శాంతికి ఇష్టం.

అప్పుడే మాధవ్ కూడా కాలేజ్‌కి బయలుదేరి, బైక్ మీద వెళ్తూ వీళ్ళిద్దరి వంక చూసాడు. మాధవ్ కూడా హేమ వాళ్ళ కాలనీలోనే ఉంటాడు. శాంతి ఆపకుండా ఏదో చెబుతోంది. హేమ తల ఊపుతూ వింటోంది.

హేమని చూసి "ఈ అమ్మాయి చాలా బాగుంది" నిదానంగా ఉంది అనుకున్నాడు మాధవ్.

అప్పటినుంచి రోజూ కాలేజ్‌కి వెళ్ళేటప్పుడు వీళ్ళిద్దరిని గమనిస్తూ ఉండేవాడు. హేమ, శాంతి కూడా మాధవ్‌ని చూసేవారు. కానీ ఎప్పుడూ మాట్లాడేవారు కాదు.

శాంతి, హేమ ఉమెన్స్ కాలేజ్‌లో డిగ్రీ (బి.కాం.) ఫైనలియర్ చదువుతున్నారు. ఆరోజు క్లాసెస్ లేవు. క్లాస్‌లో పిల్లలంతా మార్నింగ్ షోకి వెళుతున్నారు.

"హేమా! నువ్వు కూడా రావే!" అడిగింది శాంతి.

"అమ్మో! వద్దులే.! నాన్నకి తెలిస్తే ఊరుకోరు".

"ఎలా తెలుస్తుంది? ఎవరు చెప్తారు? అందరం వెళుతున్నాం కదా! సరదాగా రా!" బతిమాలింది శాంతి.

వద్దులే! ఎందుకు లేనిపోని ప్రాబ్లమ్స్ క్రియేట్ చేసుకోవడం? నువ్వెళ్ళిరా, అని ఇంటికి వచ్చేసింది హేమ.

అనుకోకుండా మాధవ్ తన ఫ్రెండ్స్‌తో కలసి అదే సినిమాకి వచ్చాడు. అక్కడ శాంతిని చూసాడు. అప్రయత్నంగా మాధవ్ కళ్ళు హేమకోసం వెతికాయి. హేమ కనిపించలేదు. కొద్దిగా నిరుత్సాహ పడ్డాడు.

అయినా ఎన్నాళ్ళు ఇలా దూరంనుంచి చూడడం? రేపు ఎలా అయినా పరిచయం చేసుకోవాలి అనుకున్నాడు.

మర్నాడు హేమ, శాంతి కాలేజ్‌కి వస్తున్నారు. ఆరోజు శుక్రవారం. హేమ, గ్రీన్ కలర్ టస్సర్ సిల్క్ చీర కట్టుకొని, మ్యాచింగ్ బ్లౌజ్ వేసుకుంది. తలంటి పోసుకుందేమో జుట్టు కొద్దిగా గాలికి ఎగురుతూ అందంగా ఉంది. తలలో కనకాంబరం పూలు పెట్టుకుంది. హేమని అలా చూసిన మాధవ్ చూపు మరల్చుకోలేకపోయాడు. మాధవ్‌కి గ్రీన్ కలర్ అంటే చాలా ఇష్టం.

ఎలాగో ధైర్యం చేసి వాళ్ళిద్దరి దగ్గరకి వెళ్ళాడు.

"హలో! నా పేరు మాధవ్"

"ఓహో! ఇప్పుడు మిమ్మల్ని ఎవరడిగారు?" శాంతి సమాధానం.

"మీరు ఉమెన్స్ కాలేజీలో చదువుతున్నారా?"

"ఆ... కాదు జెంట్స్ కాలేజీలో. అయినా మా సంగతి నీకెందుకు? నీ పని చూస్కో" అంది శాంతి.

"ఎందుకు మేడమ్? అంత కోపం" అన్నాడు మాధవ్.

"లేకపోతే రోడ్డు మీద ఆపి, ఏమిటా వెధవ ప్రశ్నలు"

ఊరుకో శాంతీ! అంది హేమ.

"మేడమ్ మీరింత కామ్‌గా ఉన్నారు? ఈవిడని ఎలా భరిస్తున్నారు? మిమ్మల్ని చూస్తే జాలేస్తోంది" అని హేమతో చెప్పి బైక్ మీద వెళ్ళిపోయాడు.

మాధవ్ వెళ్ళిన వైపే చూస్తుండిపోయింది హేమ. క్లాస్‌కి వెళ్ళినా మాధవ్ గుర్తు వస్తున్నాడు. పేరు బావుంది. 'మాధవ్' అని మరోసారి మనసులో అనుకుంది. మనిషి డీసెంట్‌గా ఉన్నాడు అనుకుంది.

కాలేజ్ అయిపోయాక ఇంటికి వస్తున్నారు హేమ, శాంతి. మాధవ్ మళ్ళీ వచ్చాడు.

"ఇంతకీ మీ పేర్లు చెప్పలేదు. అయినా మిమ్మల్ని అడగను లెండి. ఇప్పుడు మీతో వాదించే ఓపిక నాకు లేదు. ప్లీజ్! మీరయినా చెప్పండి" అంటూ శాంతివైపునుంచి హేమవైపు తిరిగి అడిగాడు.

"నా పేరు హేమ. దీని పేరు శాంతి"

"పేరేమో శాంతి. ముక్కుమీదే కోపం. శాంతం అనేది ఆవిడ పేరులోనే తప్ప ప్రవర్తనలో ఉండదనుకుంటా!" అన్నాడు మాధవ్.

వెంటనే ఇద్దరూ నవ్వారు.

"ఏం చదువుతున్నారు?" మళ్ళీ మాధవ్ ప్రశ్న.

"ఉమెన్స్ కాలేజ్‌లో బి.కాం. ఫైనలియర్" అని చెప్పి, "మీరేం చదువుతున్నారు?" అడిగింది శాంతి.

"రాజీవ్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో బి.టెక్. ఫైనలియర్" అని చెప్పాడు. ఓహో! కాబోయే ఇంజనీర్‌గారా! అంది శాంతి. హేమ వాళ్ళిద్దరూ మాట్లాడుతుంటే మౌనంగా వింటోంది.

ఏమిటి? హేమగారు ఎక్కువగా మాట్లాడరా? అని అడిగాడు. అవును.! తక్కువగానే మాట్లాడుతుంది అంది శాంతి. నిజమేలెండి. మీ ప్రక్కన ఉండగా, ఆవిడకి మాట్లాడే అవకాశం ఎక్కడ ఇస్తారు? మీకు మాట్లాడడం, ఆవిడకి వినడం అలవాటయిపోయింది అని శాంతిని ఉడికించాడు.

"సంతోషం! ఇంక మీరు వెళ్ళండి, అని సీరియస్‌గా చెప్పి, పద హేమా! అంటూ వెళ్ళిపోయింది" శాంతి. మాధవ్ నవ్వుకున్నాడు.

అలా ఎప్పుడైనా కనిపించినప్పుడు మాట్లాడుకుంటూ ఉండేవాళ్ళు.

ఒకసారి హేమకి జ్వరంగా ఉండి నాలుగురోజులు కాలేజీకి రాలేదు. శాంతి ఒక్కతే కాలేజ్‌కి వచ్చింది. మాధవ్ రోజూ హేమ గురించి శాంతిని అడుగుతూ ఉండేవాడు. నాలుగురోజులు హేమని చూడకపోయేసరికి చాలా డల్ అయిపోయాడు. హేమకి జ్వరం తగ్గింది.

మర్నాడు హేమ, శాంతి కాలేజ్‌కి వస్తున్నారు.

'హేమగారూ!" అంటూ వచ్చాడు మాధవ్.

"ఎలా ఉన్నారు? జ్వరం పూర్తిగా తగ్గిందా?" అని అడిగాడు. "ఆ... తగ్గింది"అని చెప్పింది హేమ. "ఏమిటీ! జ్వరం హేమకి వస్తే, మీరు పేషెంట్ అయిపోయారు?" అని అడిగింది శాంతి.

నీరసంగా నవ్వాడు మాధవ్. ఈలోపు మాధవ్ ఫ్రెండ్ హాయ్! మాధవ్ అంటూ పిలిచాడు. అబ్బా! జిడ్డుగాడు ఇప్పుడే రావాలా? అనుకుంటూ, వీళ్ళిద్దరికి బై చెప్పి వెళ్ళిపోయాడు.

'హేమా! మాధవ్ ప్రవర్తన డౌట్‌గా ఉంది. మొన్న నువ్వు కాలేజ్‌కి రాని నాలుగు రోజులు నీ గురించి అడిగాడు. నువ్వు రాకపోయేసరికి చాలా డల్ అయిపోయాడు" అంది శాంతి.

"శాంతీ! ఈ గొడవలన్నీ మనకెందుకు? రేపటి నుంచి మాధవ్‌తో మాట్లాడద్దు. కాలేజ్‌కి వెళ్ళే రూట్ కూడా మార్చేద్దాం అంది" హేమ. శాంతి 'సరే'అంది.

తరువాత రెండు, మూడు రోజులు మాధవ్‌కి కనిపించకుండా జాగ్రత్త పడ్డారు. కానీ అది సాధ్యం కాలేదు.

మాధవ్ ఒక రోజు హేమ వాళ్ళ కాలేజ్ దగ్గర వాళ్ళిద్దరి కోసం వెయిట్ చేస్తున్నాడు. మాధవ్‌ని వాళ్ళిద్దరూ చూడలేదు. మాధవ్ చాలా దగ్గరగా వచ్చాక చూసారు. అబ్బా! హేమా! దొరికిపోయాం అంది శాంతి. "నువ్విప్పుడు అతనితో సుత్తి పెట్టకుండా త్వరగా నడు" అంది హేమ.

"ఏంటి! ఇంజనీర్‌గారూ! మా కాలేజ్ దగ్గర చక్కర్లు కొడుతున్నారు? అంది శాంతి.

"ఏం చేయమంటారు? దేవతకోసం భక్తుడు రావాలి" కానీ భక్తుడికోసం దేవత రాదు కదా" అందుకని, అన్నాడు. "అలాగా! మిమ్మల్ని మా కాలేజ్ చుట్టూ తిప్పుతున్న ఆ దేవత ఎవరో చెప్పండి, విని తరిస్తాం." అంది శాంతి.

మాధవ్ ఏమీ మాట్లాడలేదు. హేమ వంక చూస్తున్నాడు. హేమ తల వంచుకొని బుక్స్ చూస్తోంది.

'చెప్పండి' మళ్ళీ అడిగింది శాంతి.

"ఫ్రాంక్‌గా చెప్పేస్తున్నాను" "మీ ఫ్రెండ్ హేమ" అన్నాడు.

హేమ షాక్ అయింది. "మాధవ్! మీ మనసులో నామీద అలాంటి అభిప్రాయం ఉందని తెలిస్తే, నేనసలు మీతో మాట్లాడేదాన్ని కాదు. నాకు ఇలాంటి వాటి మీద నమ్మకం లేదు. అసలు నచ్చవు. అమ్మ, నాన్న ఇష్టాలకు వ్యతిరేకంగా నేను ఏ పనీ చేయను. కాబట్టి ఇంకెప్పుడూ మాతో మాట్లాడద్దు అని సీరియస్‌గా చెప్పి, పద శాంతీ! అంటూ శాంతి చెయ్యి పట్టుకొని వెళ్ళిపోయింది.

"అదేంటి హేమా! అలా అన్నావు" పాపం అతను ఫీల్ అవుతాడు కదా! అంది శాంతి.

ఇలాంటి విషయాలలో మొహమాటానికిపోతే తరువాత మనం ఫీల్ అవ్వాలి. అయినా నాకు ఆ ఆలోచన లేనపుడు ఎందుకు అతనితో రోజూ మాట్లాడి లేనిపోని ఆశలు పెంచడం అందుకే అలా మాట్లాడాను. ఇంక ఆ విషయం వదిలెయ్, అంది హేమ.



"ఏం చేయమంటారు? దేవతకోసం భక్తుడు రావాలి" కానీ భక్తుడికోసం దేవత రాదు కదా" అందుకని, అన్నాడు. "అలాగా! మిమ్మల్ని మా కాలేజ్ చుట్టూ తిప్పుతున్న ఆ దేవత ఎవరో చెప్పండి, విని తరిస్తాం." అంది శాంతి.

కాదు హేమా! మా అమ్మకి, మాధవ్ వాళ్ళ అమ్మగారితో పరిచయం ఉంది. ఇద్దరూ అప్పుడప్పుడు కలసి మాట్లాడుకుంటూనే ఉంటారు. వాళ్ళది చాలా మంచి ఫ్యామిలీ అని, మాధవ్ బాగా చదువుతాడని అమ్మ నాతో చాలా సార్లు చెప్పింది. అలాంటప్పుడు మాధవ్ ఇష్టపడితే మీ పెద్ద వాళ్ళతో మాట్లాడి పెళ్ళిచేసుకుంటే తప్పేంటి? అంది శాంతి.

ఆ సంగతి వదిలెయ్. మన ఎగ్జామ్స్ దగ్గరకి వస్తున్నాయి. ఇవాల్టి నుంచి బాగా చదవాలి, అంది హేమ. ఈలోపు శాంతి ఇల్లు వచ్చింది. శాంతికి బై చెప్పి ఇంటికి వచ్చింది.

ఎగ్జామ్స్‌కోసం హేమ, శాంతి బాగా ప్రిపేర్ అవుతున్నారు. హేమ ఎంత చెప్పినా మాధవ్ హేమని మర్చిపోలేకపోతున్నాడు. ప్రతిరోజు కాలేజ్‌కి వచ్చి హేమని దూరం నుంచి చూసి వెళుతున్నాడు.

ఎగ్జామ్స్ మొదలయినాయి. హేమ, శాంతి చాలా బాగా వ్రాసారు. ఇద్దరికి గ్యారంటీగా ఫస్ట్‌క్లాస్ వస్తుందని అనుకుంటున్నారు.

హేమకి రేపటి నుంచి మాధవ్ కనిపించడని తలచుకుంటే బాధగా ఉంది. కానీ బయట పడడంలేదు. పైకి బింకంగానే ఉంది.

హేమ, వాళ్ళ అమ్మ, నాన్నతో, ఎగ్జామ్స్ అయిపోయినాయి కదా! పెద్దమ్మగారి ఊరు వెళ్తానని అడిగింది. వాళ్ళు సరే అన్నారు. వాళ్ళ పెద్దమ్మగారి ఊరు నరసరావుపేట వెళ్ళిపోయింది, హేమ.

హేమ వాళ్ళ ఎగ్జామ్స్ అయిపోయిన వారం రోజులకి మాధవ్ శాంతిని కలిసాడు. హేమ గురించి అడిగాడు. హేమ ఊరు వెళ్ళిందని, నెల రోజులదాకా రాదని చెప్పింది శాంతి. మాధవ్ చాలా బాధపడ్డాడు.

"శాంతీ! నీకో గుడ్ న్యూస్! అన్నాడు. ఏంటి? అని అడిగింది. మా కాలేజ్‌లో క్యాంపస్ సెలక్షన్స్ జరిగాయి. 'విప్రో' కంపెనీ వాళ్ళు, వాళ్ళ కంపెనీలో జాబ్ కోసం, మెరిట్ స్టూడెంట్స్‌ని సెలక్ట్ చేసుకున్నారు. నన్ను కూడా సెలక్ట్ చేశారు. నెలకు 25వేలు జీతం. ఎగ్జామ్స్ అయిపోగానే జాయిన్ అవ్వాలి అని" చెప్పాడు మాధవ్.

అలాగా! కంగ్రాట్యులేషన్స్, అంది శాంతి.

శాంతీ! నాకు హేమ అంటే చాలా ఇష్టం. ఇంక 2, 3 నెలల్లో ఆకు జాబ్ కూడా వస్తుంది. నేను హేమని పెళ్ళిచేసుకుంటాను. "ఆ విషయం హేమకి చెబ్దామంటే అసలు నేను చెప్పేది వినిపించుకోదు" అన్నాడు చిరాగ్గా.

దాని మాటలు నువ్వేం పట్టించుకోకు. హేమకి కూడా నువ్వంటే ఇష్టమే అంది శాంతి. నువ్వు జాబ్‌లో జాయిన్ అయ్యాక మీ అమ్మగారిని తీసుకొని వెళ్ళి వాళ్ళ ఇంట్లో వాళ్ళతో మాట్లాడచ్చు. ఇంకా టైమ్ ఉందిగా. దాని గురించి టెన్షన్ పడకు. హాయిగా చదువుకో! బెస్టాఫ్ లక్. అంది శాంతి.

శాంతీ! నీలాంటి మంచి ఫ్రెండ్స్ దొరకడం నాకు, హేమకి అదృష్టం అన్నాడు మాధవ్. శాంతి నవ్వి-

"నువ్వు ఈలోపు ఈ విషయం మీ ఇంట్లో వాళ్ళకి చెప్పి ముందు వాళ్ళని కన్విన్స్ చెయ్యి" అని చెప్పి వెళ్ళిపోయింది, శాంతి.

ఒక రోజు పరంధామయ్యగారు కూరలు తేవడానికి బజారు వెళ్ళారు. పనులన్ని చూసుకొని ఇంటికి వస్తున్నారు. ఆయనకు సడెన్‌గా గుండెల్లో నెప్పి వచ్చింది. నెప్పి భరించలేకపోతున్నారు. రోడ్డు మీద ఎవరూ లేరు. బాగా చెమటలు పడుతోంది.

ఎడమ చెయ్యి బాగా గుంజుతోంది. ఆయన అలాగే గిలగిలలాడుతూ రోడ్డు ప్రక్కన కూర్చున్నాడు. అప్పుడే బైక్ మీద అటు వైపు నుంచి వెళుతున్న మాధవ్ ఆయనని చూసాడు. బైక్ ఆపి ఆయన దగ్గరకి వెళ్ళి పరిస్థితి అడిగాడు.

ఆటోలో ఎక్కించుకొని కార్డియాలజిస్ట్ దగ్గరకి వెళ్ళాడు. డాక్టర్ చూసి "అన్ని టెస్టు చెయ్యాలి. కండిషన్ సీరియస్‌గానే ఉంది. సాయంత్రానికి కానీ ఏ విషయం చెప్పలేం" అన్నారు. మాధవ్ సాయంత్రం వరకు ఆయన దగ్గరే ఉండి చూసుకున్నాడు. ఆయన కొద్దిగా స్పృహలోకి వచ్చారు. కానీ చాలా నీరసంగా ఉన్నారు. డాక్టర్‌ని చూడగానే చేతులెత్తి దణ్ణం పెట్టారు.

అప్పుడు ఆ డాక్టర్ "ఈ అబ్బాయి మిమ్మల్ని సమయానికి తీసుకురాబట్టి మీ ప్రాణాన్ని కాపాడగలిగాం, అతనికి మీరు ఎవరో తెలియకపోయినా ప్రొద్దున నుంచి ఇప్పటివరకు మీ దగ్గరే ఉన్నాడు" అని మాధవ్‌ని చూపించారు.

పరంధామయ్యగారి కళ్ళనిండా నీళ్ళు. కృతజ్ఞతతో చేతులెత్తి నమస్కరించారు. ఇంకా ఏదో చెప్పాలని ఉంది. కానీ నీరసంతో మాట్లాడలేక పోతున్నారు.

సార్! మీరు పెద్దవారు. అలా నమస్కరించకండి. మీ ప్రాణానికి ఎలాంటి ప్రాబ్లమ్ లేదని డాక్టర్ చెప్పారు. మీ ఇంటి ఫోన్ నెంబర్ చెప్తే మీ విషయం మీ వాళ్ళకి ఫోన్ చేసి చెప్తాను అన్నాడు. పరంధామయ్య గారు నెంబర్ చెప్పారు. ఫోన్ చేయగానే వెంటనే పార్వతమ్మగారు ఏడుస్తూ పరిగెత్తుకొని వచ్చారు. బాబూ! నిన్ను సమయానికి ఆ దేవుడే పంపాడు. నువ్వు చేసిన సహాయం ఈ జన్మలో మర్చిపోలేము అని మాధవ్‌కి దణ్ణం పెట్టింది.

(మిగతా 19వ పేజీలో)

# సైన్స్ ట్రిప్

-సి.వి.సర్వేశ్వర శర్మ

## మరణించిన వ్యక్తిని బ్రతికించడం సాధ్యమేనా?



'జనన-మరణాలు' మనిషి ఊహకందని రహస్యాలుగానే మిగిలిపోయాయి. రోగి ఆఖరిసారిగా శ్వాస పీల్చుకోవడం, అతని గుండె ఆఖరిసారిగా కొట్టుకోవడం జరిగితే రోగి మరణించినట్లుగా నిర్ణయించడం పరిపాటి.

అయితే రోగి ఆఖరిసారిగా శ్వాస తీసుకోవడం, ఆఖరిసారిగా అతని గుండె కొట్టుకున్న వెంటనే అతని శరీరంలో ఉండే జీవ వ్యవస్థ అంతా అకస్మాత్తుగా నిర్జీవస్థితికి రాదు. ఈ స్థితిని 'జీవంకాదు గాని, ఇంకా మరణం సంభవించలేదు' అని చెప్పుకోవచ్చు.

16 శతాబ్దంలోనే వైద్యులు అప్పుడే మరణించిన వారిని తిరిగి బ్రతికించే ప్రయత్నంలో శ్వాసను ఏర్పరచేందుకు మూతికి, మూతిని ఉపయోగించడం, గుండె మీద మర్దనా చేయడం వంటి ప్రక్రియలు చేసేవారు. ఈ ప్రయత్నాలు ఆశాజనకాలే గాని శాస్త్రీయం కాదు.

శాస్త్రీయంగా ప్రయోజనం పొందే ప్రయత్నాలు 1930లోనే మొదలు అయ్యాయి. శరీరం గీచుకోవడంవల్ల ఏర్పడ్డ గాయం నయం కావడంలో జరిగే ప్రక్రియ నుండి అన్వేషణా కార్యక్రమం మొదలయ్యింది. ఈ ప్రక్రియలో జీవకణాలు ఏ విధంగా నిర్జీవం అవుతున్నాయో ఆ విధంగా నిర్జీవం కాకుండా ఉండేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.

రక్తం గాయంనుండి కారి మరణించాడని భావించిన రోగులకు తిరిగి ప్రాణ ప్రతిష్ట కొత్తగా రూపొందించిన టెక్నిక్‌వల్ల కుదురుతుంది. అంటే రోగాన్ని నయం చేసి స్వస్థత ఏవిధంగా తీసుకురావచ్చునో అదే విధంగా మరణాన్ని మాయంచేసి ప్రాణాన్ని ప్రతిష్ఠాపించవచ్చు.

మరణించిన రోగిలో ప్రాణప్రతిష్ట చేయడం అంటే ఏవో కొన్ని అంగాలు కదిలేటట్లు చేయడంకాదు రోగి తిరిగి ఒక వ్యక్తిగా రూపొందేటట్లు చేయడం. మరణం అని ఎప్పుడు ఖాయపరచాలంటే మెదడులోని కణాలు వెనుదిరిగే స్థితిని మించిపోయి నశించడం మొదలుపెడితే మరణం సంభవించిందని నిర్ణయించవచ్చు.

ప్రయోగాలవల్ల ఒక విషయం తెల్సింది. మనిషి శ్వాస వ్యవస్థ చురుకుదనం స్థంభించిన ముప్పయినుండి అరవై నిమిషాల కాలం లోపులో తిరిగి శ్వాసను పునఃస్థాపించవచ్చు. మెదడులోని కణ వ్యవస్థ ద్విగత స్థితిలో ఉంటే ప్రాణప్రతిష్ఠ సాధ్యమవుతుంది.

ఈ ప్రాణప్రతిష్ఠ ప్రయత్నంలో మెదడులోని జీవకణాలు ఏకగత స్థితికి రాకుండా చూసుకోవాలి. ఈ ప్రయత్నంలో సెకను సెకను వైద్యుడు మరణంతో పోరాడాలి. ఎప్పటికప్పుడు రక్తం శుభ్రపరచాలి. లేకపోతే రక్తం పేరుకుపోయి మరణం సంభవిస్తుంది.

శరీర ఉష్ణోగ్రత బాగా తగ్గించడంవల్ల మెదడులోని కణాలు నిర్జీవం కాకుండా చేయువచ్చు. దీనిని హైపోథెర్మియా అంటారు. ప్రమాదాల్లో మరణించిన వారికి తగిన పద్ధతులు అవలంబిస్తే తిరిగి వారు బ్రతికే అవకాశాలున్నాయని స్పష్టమవుతోంది. మనిషి ముసలితనాన్ని పూర్తిచేసుకుని మరణిస్తే ఈ ప్రక్రియవల్ల ప్రాణప్రతిష్ఠ సాధ్యం కాదంటున్నారు.

★

**అయితే రోగి ఆఖరిసారిగా శ్వాస తీసుకోవడం, ఆఖరిసారిగా అతని గుండె కొట్టుకున్న వెంటనే అతని శరీరంలో ఉండే జీవ వ్యవస్థ అంతా అకస్మాత్తుగా నిర్జీవస్థితికి రాదు. ఈ స్థితిని 'జీవం కాదు గాని, ఇంకా మరణం సంభవించలేదు' అని చెప్పుకోవచ్చు.**

---

(9వ పేజీ తరువాయి)

"పరంధామయ్య గారే హేమ తండ్రి", అని మాధవ్‌కి తెలియదు. పరంధామయ్యగారు హాస్పిటల్‌లో ఉన్నన్ని రోజులు రోజూ వెళ్ళి చూసి వచ్చేవాడు మాధవ్.

"తండ్రికి ఒంట్లో బావుండని విషయం ఫోన్‌లో చెప్పింది పార్వతమ్మగారు. హేమ కంగారుపడి, వెంటనే వచ్చేస్తానని గొడవ చేసింది. ఏం ఫరవాలేదు. ఇప్పుడు కులాసాగానే ఉన్నారు. సమయానికి ఎవరో ఒకతను రోడ్డు మీద చూసి హాస్పిటల్‌లో చేర్చారు కాబట్టి నాన్నగారు మనకు దక్కారు. ఆ అబ్బాయి రుణం మనం ఏమిచ్చినా తీర్చుకోలేము" అంది పార్వతమ్మ.

తండ్రిని హాస్పిటల్‌లో చేర్చింది మాధవ్ అని హేమకి తెలీదు. పరంధామయ్యగారు హేమ తండ్రి అని మాధవ్‌కి తెలియదు. అలా ఆరునెలలు గడిచాయి. మాధవ్ 'విప్రో'లో జాయిన్ అయ్యాడు. ఇంజనీరింగ్‌లో కూడా కాలేజ్ ఫస్ట్ వచ్చాడు. ఒక రోజు మాధవ్ తల్లి దగ్గరకి వెళ్ళి, హేమ గురించి మొత్తం చెప్పాడు. హేమని పెళ్ళి చేసుకుంటానని అడిగాడు. ఆ అమ్మాయి నీకు నచ్చింది అంటే ఖచ్చితంగా అందంగానే ఉంటుంది. నాకు ఎలాంటి అభ్యంతరం లేదు.మనం రేపే వెళ్ళి హేమ నాన్నగారిని కలుద్దాం అని చెప్పింది మాధవ్ తల్లి. మాధవ్‌కి తండ్రి లేడు. మాధవ్ చిన్నప్పుడే ఆయన చనిపోయాడు.

మర్నాడు హేమ ఇంటికి వెళ్ళేసరికి పరంధామయ్య గారు పడక కుర్చీలో కూర్చొని పేపరు చదువుకుంటున్నారు. మాధవ్, ఆయనని చూడగానే ఆశ్చర్యపోయాడు. ఇదేంటీ! పరంధామయ్యగారు హేమ తండ్రా అనుకున్నాడు.

పరంధామయ్యగారు మాధవ్‌ని చూసి రా, బాబూ అని, రండమ్మా! లోపలికి రండి అని ఇద్దరిని ఆహ్వానించాడు. లోపల నుంచి పార్వతమ్మగారు వచ్చి.

ఏం బాబూ! బావున్నావా? అని పలకరించింది.

"ఏమిటీ! మా మాధవ్ మీకు ముందే తెలుసా?" అని అడిగింది మాధవ్ తల్లి.

"నేను ఈరోజు ఇలా ప్రాణాలతో ఉండడానికి కారణం మీ అబ్బాయే. అతను చేసిన సహాయం మేము మర్చిపోలేము" అన్నారు పరంధామయ్యగారు. ఆవిడ నవ్వి "ఇవాళ మేము మిమ్మల్ని సహాయం అడగడానికి వచ్చాం" అంది.

ఏంటో! చెప్పండమ్మా! అన్నారు పరంధామయ్యగారు.

"మీ హేమని, మాధవ్ ఇష్టపడ్డాడు అని మాధవ్ చదువు, ఉద్యోగం, కుటుంబ వివరాలు చెప్పి. మీకు అభ్యంతరం లేకపోతే హేమని మా కోడలిగా చేసుకుంటాము" అని చెప్పింది, మాధవ్ తల్లి.

అయ్యో! అంతకంటే అదృష్టమా! మాధవ్ లాంటి అల్లుడు దొరకడం మా పూర్వజన్మ సుకృతం అన్నారు పరంధామయ్యగారు. ఈ జరుగుతున్న సంభాషణంతా తలుపు దగ్గర నిలబడి వింటోంది హేమ.

నాన్నగారిని హాస్పిటల్‌లో చేర్చింది మాధవా అనుకుంది. "ఒక్కసారి అమ్మాయిని కూడా అడిగండి అంది" మాధవ్ తల్లి అవసరం లేదమ్మా! హేమకి మేము ఎంత చెప్తే అంతే! అయినా మీ తృప్తికోసం అడుగుతాను, అని హేమని పిలిచారు. హేమని చూసి, "పిల్ల కుందనపు బొమ్మలా ఉంది" అనుకుంది మాధవ్ తల్లి. ఏమ్మా! మాధవ్‌ని చేసుకోవడం ఇష్టమేనా? అని అడిగింది. హేమ సిగ్గు పడుతూ, ఇష్టమే అన్నట్లు తల ఊపింది.శుభస్య శీఘ్రం... త్వరలోనే ముహూర్తాలు పెట్టుకుందాం అన్నారు పరంధామయ్యగారు. మాధవ్, హేమ వంక చూస్తూ విజయం తనదే అన్నట్లుగా, బొటన వేలు ఎత్తి, విక్టరీ చిహ్నం చూపించాడు హేమ నవ్వింది. ★